## నాలుగున్నరేళ్లలో 5600 మంది అన్నదాతల ఆత్మహత్య...

# ఇది రైతు ప్రభుత్వమా?

- వరికి 1200 మద్దతు ధర ఇవ్వాల్సిందే
- కమ్యూనిస్టులతో ప్రత్యామ్నాయం నిర్మిస్తాం
- కనీవినీ ఎరుగని రీతిలో యువగర్జన
- ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు... ఇవేం ఎమర్జెన్సీ రోజులా?
- చంద్రబాబు ధ్వజం
- పశ్చిమగోదావరి జిల్లాలో రోడ్‌షో, తాడేపల్లిగూడెంలో మహాధర్నా

రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్లలో 5600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నపుడు ఇది రైతు ప్రభుత్వమెలా అవుతుందని తెదేపా అధినేత చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలోని రైతు అప్పుల్లో పుట్టి అప్పుల్లోనే పెరుగుతున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. వరికి వెయ్యి రూపాయల మద్దతు ధర ఇప్పించలేని ఈ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. శనివారం చంద్రబాబు పశ్చిమగోదావరి జిల్లాలో కొవ్వూరు నుంచి తాడేపల్లిగూడెం వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వూరు, ఔరంగాబాదు, వాడపల్లి, విజ్జేశ్వరం, మద్దూరు, సమిశ్రగూడెం ప్రాంతాల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాజమండ్రి విమానాశ్రయం, నిడదవోలుల్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ మద్దతు ధరలపై తాడేపల్లిగూడెంలో తెదేపా నిర్వహించిన మహాధర్నాలో ప్రసంగించారు. అన్నిచోట్లా ప్రధానంగా రైతుల సమస్యలను ప్రస్తావించారు. చాలాచోట్ల రైతులు (మిగతా 2లో)





పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం రోడ్ షోలో వరిపనల మోపుతో చంద్రబాబు; తెదేపా మహాధర్నాకు హాజరైన జనసందోహం